www.aksharadarbar.com
శనివారం 19, అక్టోబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :217 | పేజీలు : 06 | వెల : 05



## అమరవీరుల త్యాగాలను మరువద్దు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

కొవ్వొత్తుల ర్యాలీ

02



## టూరిజం హబ్‌గా భూపాలపల్లి

గణపసముద్రం, పాండవులగుట్ట, కొడవటంచ, నాపాక ప్రాంతాలను రాష్ట్ర టూరిజం అధికారులతో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్..

03



# ప్రగతి పరుగు!

### పక్కా ప్రణాళికతో భూపాలపల్లి నియోజకవర్గం అభివృద్ధికి అడుగులు

- గత పది నెలల్లో పలు పనులకు రూ.వందల కోట్లు మంజూరు
- మైలారం వద్ద ఇటీవల ఇండస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన
- రూ.176 కోట్లతో ఈ నెల 11న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు శంకుస్థాపన
- తాజాగా బుద్దారం- కొడవటంచ డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.65 కోట్లు
- గణపురం మండల కేంద్రంలో ఫోర్ లైన్ రోడ్డు కోసం రూ.18 కోట్లు
- పాండవులగుట్ట వద్ద పర్యాటక పనులకు రూ.1.50 కోట్లు
- సమగ్ర అభివృద్ధిపై ఎమ్మెల్యే జీఎస్సాఆర్ ఫోకస్



పారిశ్రామిక రంగంలో ప్రత్యేకతను చాటుతున్న భూపాలపల్లి శాసనసభ నియోజకవర్గం ప్రగతి బాటన పయనిస్తోంది. ఇక్కడ అభివృద్ధి పరుగులు పెడుతుంది. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. ప్రభుత్వంలో తనకున్న పరిచయాలతో నిధుల సాధనపై ఫోకస్ పెట్టారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నిధులు తెస్తున్నారు. ఈ క్రమంలో గత పది నెలల కాలంలో ప్రభుత్వం రూ.వందల కోట్లు మంజూరు చేసింది. ఇప్పటికే గణపురం మండలంలోని మైలారం వద్ద ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఇక్కడే రూ.176 కోట్లతో ఈ నెల 11న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శంకుస్థాపన చేశారు. అంతకుముందు రేగొండ మండలం కొడవటంచలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులకు రూ.12.50 కోట్లతో శంకుస్థాపన జరిగింది. తాజాగా టూరిజం హబ్ కోసం తొలి అడుగు పడింది. రేగొండ మండలంలోని పాండవులగుట్టలో పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం తొలి విడత రూ.1.50 కోట్లు మంజూరు చేసింది. ఇక రహదారుల అభివృద్ధికి గణపురం మండల కేంద్రంలో ఫోర్ లేన్ నిర్మాణం కోసం రూ.18 కోట్లు, ఇదే మండలంలోని బుద్దారం నుంచి రేగొండ మండలంలోని కొడవటంచ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం రూ.65 కోట్లు మంజూరు కావడం విశేషం.

- అక్షరదర్బార్, గణపురం

02



## ఓవర్ కలెక్షన్!

- ఇసుక అక్రమ రవాణాను క్యాష్ చేసుకుంటున్న కొందరు అధికారులు
- క్వారీల నుంచి ఇసుక లోడుతో బయలుదేరిన లారీలను మార్గమధ్యంలో ఆపి తనిఖీలు
- ఓవర్ లోడ్ కలిగిన లారీలను గుర్తించాక చర్చలకు అవకాశం
- డబ్బు ముట్టాక కేసు లేకుండా వదిలేస్తున్న వైనం
- తాజాగా 163 జాతీయ రహదారిపై ఓ అధికారి అదే పని
- ఓ హోంగార్డు ద్వారా వసూళ్ల దందా

05

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల పంజా..

- మందుపాతర పేల్చడంతో ఇద్దరు ఐటీబీపీ జవాన్లు మృతి
- సెర్చ్ ఆపరేషన్ చేసి తిరిగి వస్తుండగా ఘటన..

04

## పాలకుర్తిలో హైటెన్షన్

- ఠాణాలో నిన్న పెట్రోల్ పోసుకొని ఒంటికి నిప్పు..
- చికిత్స పొందుతూ ఎంజీఎంలో యువకుడి మృతి
- పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగిన మేకలతండా వాసులు
- శ్రీను మృతికి కారకులైన ఆరుగురిపై కేసు నమోదు
- మృతుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పరామర్శ
- ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్

06

# ప్రగతి పరుగు!



- పక్కా ప్రణాళికతో భూపాలపల్లి నియోజకవర్గం అభివృద్ధికి అడుగులు
- గత పది నెలల్లో పలు పనులకు రూ.వందల కోట్లు మంజూరు
- మైలారం వద్ద ఇటీవల ఇండస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన
- రూ.176 కోట్లతో ఈ నెల 11న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు శంకుస్థాపన
- తాజాగా బుద్ధారం- కొడవటంచ డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.65 కోట్లు
- గణపురం మండల కేంద్రంలో ఫోర్ లేన్ రోడ్డు కోసం రూ.18 కోట్లు
- పాండవులగుట్ట వద్ద పర్యాటక పనులకు రూ.1.50 కోట్లు
- సమగ్ర అభివృద్ధిపై ఎమ్మెల్యే జీఎస్సాఆర్ ఫోకస్

అక్షరదర్బార్, గణపురం : పారిశ్రామిక రంగంలో ప్రత్యేక తను చాటుతున్న భూపాలపల్లి శాసనసభ నియోజకవర్గం ప్రగతి బాటన పయనిస్తోంది. ఇక్కడ అభివృద్ధి పరుగులు పెడుతుంది. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. ప్రభుత్వంలో తనకున్న పరిచయాలతో నిధుల సాధనపై ఫోకస్ పెట్టారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నిధులు తెస్తున్నారు. ఈ క్రమంలో గత పది నెలల కాలంలో ప్రభుత్వం రూ.వందల కోట్లు మంజూరు చేసింది. ఇప్పటికే గణపురం మండలంలోని మైలారం వద్ద ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఇక్కడే రూ.176 కోట్లతో ఈ నెల 11న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శంకుస్థాపన చేశారు. అంతకుముందు రేగొండ మండలం కొడవటంచలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులకు రూ.12.50 కోట్లతో శంకుస్థాపన జరిగింది. తాజాగా టూరిజం హబ్ కోసం తొలి అడుగు పడింది. రేగొండ మండలంలోని పాండవులగుట్టలో పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం తొలి విడత రూ.1.50 కోట్లు మంజూరు చేసింది. ఇక రహదారుల అభివృద్ధికి గణపురం మండల కేంద్రంలో ఫోర్ లేన్ నిర్మాణం కోసం రూ.18 కోట్లు, ఇదే మండలంలోని బుద్ధారం నుంచి రేగొండ మండలంలోని కొడవటంచ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం రూ.65 కోట్లు మంజూరు కావడం విశేషం.

### - బుద్ధారం టు కొడవటంచ

గణపురం మండలం బుద్ధారం గ్రామం నుంచి రేగొండ మండలంలోని రామన్నగూడెం, బాగిర్తిపేట మీదుగా కొడవటంచ వరకు రోడ్డు నిర్మించాలనే ప్రతిపాదన చాలా ఏళ్ల నుంచి ఉంది. బుద్ధారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్వగ్రామం. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బుద్ధారం నుంచి రామన్నగూడెంతండా మీదుగా కొడవటంచ వరకు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే జీఎస్సార్ హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆర్ అండ్ బీ అధికారులు కొద్ది నెలల క్రితం బుద్ధారం నుంచి కొడవటంచ వరకు ఏడు మీటర్ల వెడల్పుతో డబుల్ (బీటీ) రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు చేసి ప్రభుత్వానికి పంపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఫాలో అప్ చేయడంతో ప్రభుత్వం కొద్దిరోజుల క్రితం ఈ రోడ్డు నిర్మాణం కోసం రూ.65 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. 18 కిలోమీటర్ల బుద్ధారం– కొడవటంచ డబుల్ రోడ్డులో ఆరు కిలోమీటర్లు కొత్తగా రోడ్డు నిర్మించడంతోపాటు మూడు వంతెనల నిర్మాణం కూడా జరగనుంది. ఈ రోడ్డులో సెంట్రల్ లైటింగ్ తో పాటు మూడు ఆర్చీలను కూడా నిర్మిస్తారు.

### - గణపురంలో ఫోర్ లేన్

గణపురం మండల కేంద్రంలో ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం తాజాగా రూ.18 కోట్లు ముంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. జంగాలపల్లి– గాంధీనగర్ రోడ్డులో గణపురం మండల కేంద్రంలో సుమారు రెండున్నర కిలోమీటర్లు అంటే 17 నుంచి 19/5 కిలోమీటర్ వరకు నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం జరగనుంది. మధ్యలో ఒకటిన్నర మీటర్ల వెడల్పుతో డివైడరు, ఈ డివైడర్ కు రెండువైపులా 23 అడుగులతో రోడ్డు నిర్మాణం జరగనుంది. గణపురంలో ఫోర్ లేన్ రోడ్డు, బుద్ధారం–కొడవటంచ డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు టెండర్ల ప్రక్రియ నిర్వహించడానికి ఆర్ అండ్ బీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే జీఎస్సార్ నిధులు మంజూరు చేయించడం పట్ల స్థానికులు హర్షం వెలిబుచ్చారు.

## రేపు బీఆర్ఎస్ నిరసనలు

- అన్ని మండల కేంద్రాల్లో కార్యక్రమాలు
- పార్టీ శ్రేణులకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు
- మంత్రి తుమ్మల వ్యాఖ్యలపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

అక్షరదర్బార్, హైదరాబాద్: రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా రేపు అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధమైంది. ఈమేరకు పార్టీ శ్రేణులకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎకరానికి రూ. 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులకు మోసం చేసిన కాంగ్రెస్ తీరుని ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదంటారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్‌కు అన్నదాతల ఉసురు తప్పదని అన్నారు. ఈ ఖరీఫ్‌కు రైతు భరోసా లేనట్టే.. రైతు భరోసాపై సబ్ కమిటీ వేశాం.. ఆ కమిటీ రిపోర్ట్ వచ్చాక వచ్చే సీజన్ నుంచి రైతు భరోసా వేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. మంత్రి తుమ్మల వ్యాఖ్యలపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అమరవీరుల త్యాగాలను మరువొద్దు

- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా
- హనుమకొండలో కొవ్వొత్తుల ర్యాలీ

అక్షరదర్బార్, హనుమకొండ: శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను ప్రజలు మరువద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే) పురస్కరించుకొని పోలీసులు శనివారం సాయంత్రం హనుమకొండలో క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అశోక జంక్షన్ నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం వరకు నిర్వహించిన ఈ ర్యాలీ అనంతరం వారు పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని అమర వీరుల స్థూపం వద్దకు చేరుకొని అమరవీరులకు నివాళులు అర్పించారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ.. నక్సలైట్ల చేతుల్లో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు వృధాపోవని, వారి త్యాగాల ద్వారా నేడు ప్రశాంత వాతవరణం నెలకొందని, అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేది నుండి 31 వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డీసీపీ రవీందర్, అదనపు డిసిపిలు సంజీవ్, సురేష్ కుమార్, రవి, ఏసిపిలు, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, పోలీస్ అమరవీరుల కుటుంబం సభ్యులు, జాగృతి కళా బృందం పాల్గొన్నారు.



## పిడుగుపాటుకు మహిళ మృతి..

అక్షర దర్బార్,కేసముద్రం: పిడుగుపాటుకు ఓ మహిళ మృతి చెందింది.ఈ ఘటన శనివారం నాడు కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మేఘ్యతండాలో చోటు చేసుకుంది.స్థానికులు కుటుంబీకుల కథనం ప్రకారం...
కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మేఘ్య తండాకు చెందిన లకావత్ మౌనిక (23) మేఘ్య తండాలో కూలి పనికి వెళ్ళింది.శనివారం మధ్యాహ్నం భారీ వర్షంతో పాటు పిడుగులు పడ్డాయి.ఈ క్రమంలో ఓ పిడుగు మౌనిక సమీపంలో పడింది.దీంతో స్పృహ తప్పడంతో కూలీలు ఆసుపత్రికి తరలించే క్రమంలో మృతి చెందింది.మృతురాలికి భర్త మహేష్ తో పాటు కుమారుడు ఉన్నారు..



మృతి చెందిన మౌనిక

## బుధరావుపేటలో తల్లి,కొడుకు మృతి

అక్షరదర్బార్, ఖానాపురం: వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని బుధరావుపేట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. తల్లి, కొడుకు అనుమానాస్పద స్థితిలో మరణించారు. మృతులు గిరగాని విజయ, ఆమె కొడుకు విక్రమ్. ఖానాపురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని తల్లి, కొడుకు మృతిపై విచారణ చేపట్టారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## -ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

అక్షర దర్బార్ సంగెం : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చింతలపల్లి గ్రామంలో ఝాన్సీ లక్షి భాయి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, మండల పార్టీ అధ్యక్షులు సొల్లేటి మాధవరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు గోపతి రవి యాదవ్, దుడ్డు రవి, మరియు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం తూకం వేస్తున్న ఎమ్మెల్యే రేవూరి

# విద్యుత్ షాక్ తో రైతు మృతి



అక్షర దర్బార్ మల్హార్ : పంటను అడవి పందుల నుంచి రక్షించుకోవడానికి ఏర్పాటు చేసిన విద్యుత్ వైరు చివరికి రైతు ప్రాణాలను తీసింది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన యాదండ్ల గట్టయ్య (58) అనే రైతు తన పొలం చుట్టూ పెట్టిన విద్యుత్ తీగ ప్రమాదవశాత్తు తగిలి విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య బోడక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా పోలీసులు పేర్కొన్నారు.

# గురి తప్పని విలుకాడు పుస్తకావిష్కరణ..



అక్షర దర్బార్, పరకాల: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాకతీయ విశ్వ విద్యాలయం , జర్నలిజం విభాగాధిపతి, డా. సంగని మల్లేశ్వర్ రచించిన "గురి తప్పని విలుకాడు" అనే పుస్తకాన్ని ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మేడిపల్లి సత్యం, ఎమ్మెల్సీ దండే విఠల్ పలువురు గ్రంథాలయ చెర్మన్లతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. అనంతరం పుస్తకం రచించిన రచయితకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# టూరిజం హబ్ గా భూపాలపల్లి నియోజకవర్గం

## - భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్

అక్షర దర్బార్, రేగొండ : భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపసముద్రం, పాండవులగుట్ట, కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, నాపాక ఏకశిల శ్రీ సర్వోతోభద్ర దేవాలయం ప్రాంతాలను టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈమేరకు శనివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గణపురం మండలంలోని గణపసముద్రం, రేగొండ మండలం పాండవుల గుట్ట, కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి, చిట్యాల మండలం నైన్ పాక ఏకశిల శ్రీ సర్వతోభద్ర దేవాలయాన్ని రాష్ట్ర టూరిజం సీఈ వెంకటరమణ, జీఎం(ప్రాజెక్ట్స్) ఉపేందర్ రెడ్డి, డీఈ ధన్ రాజ్, కన్సల్టెంట్ కిషోర్ ఆయా మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవో, ఫారెస్ట్, ఎండోమెంట్ ఇతర శాఖల అధికారులతో కలిసి పర్యటించారు.కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ముందుగా ఆలయ అర్చకులు, ఎండోమెంట్ అధికారులు అతిథులకు పూర్ణ కుంభం, మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ అభివృద్ధికి ఇదివరకే ప్రభుత్వం రూ.12.15 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గణపసముద్రం, పాండవుల గుట్ట, నాపాక అభివృద్ధి కొరకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపినట్లు ఎమ్మెల్యే తెలిపారు.నియోజకవర్గాన్ని టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి, టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి విద్యార్థుల సమస్యలు పట్టవా..?

- ఉపకారవేతనాలను సత్వరమే విడుదల చేయాలి
- ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నిరసన ధర్నా




నిరసన తెలుపుతున్న విద్యార్థి నాయకులు

అక్షర దర్బార్, భూపాలపల్లి: ముఖ్యమంత్రికి విద్యార్థుల సమస్యలు పట్టవా అంటూ విద్యార్థులు నినదించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న బోధన, ఉపకారవేతన ఫీజు బకాయిలను సత్వరమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) భూపాలపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి భవన్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభించి, అమలు చేసిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ...ఇప్పుడు అదే ప్రభుత్వం ఈ పథకానికి తూట్లు పొడుస్తున్నదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థులను ఓట్లతో ముడిపెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిస్కార దిశగా అడుగులు వేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఆరబోయిన వెంకటేష్, రమేష్ చారి, కూనూరి భగత్, తిరుపతి, మహేందర్ పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్ షిప్పులు విడుదల చేయాలి

## బీఎస్యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద సురేష్

అక్షర దర్బార్, పరకాల: రాష్ట్రవ్యాప్తంగా రూ.6వేల కోట్ల పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని బహుజన స్టూడెంట్స్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద సురేష్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు వివిధ ఉద్యోగ నోటిఫికేషన్లు వస్తున్న క్రమంలో విద్యార్థులు సర్టిఫికెట్స్ కావాలని వెళితే స్కాలర్షిప్లు పడలేదు ఫీజులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకువెళ్లాలని విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారని ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మడికొండ వరుణ్ డివిజన్ అధ్యక్షులు పరకాల రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు ఆశిష్ , భరత్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు సురేష్

# 21 నుంచి పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు

## ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్

అక్షర దర్బార్, భూపాలపల్లి : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను ఈ నెల 21వ తేదీ నుంచి 31 వరకు నిర్వహిస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్యార్థులకు 'విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం' అంశంపై, డిగ్రీ ఆపై విద్యార్థులకు 'తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంతో నా పాత్ర' అనే అంశాలపై, అలాగే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిభ చూపిన ముగ్గురికి బహుమతులు అందజేస్తామన్నారు.

# ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి మృతి

- పాలకుర్తి ఠాణాలో పెట్రోల్ పోసుకొని ఒంటికి నిప్పు..
- ఎంజీఎంలో చికిత్స పొందుతూ కన్నుమూత



అక్షరదర్బార్, పాలకుర్తి: జనగామ జిల్లా పాలకుర్తి మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఒంటిపై పెట్రోల్ పోసుకుని శ్రీను అనే వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. తీవ్ర గాయాలు కాగా.. వెంటనే చికిత్స కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. ఈక్రమంలోనే చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. పాలకుర్తి మండలం కొండాపురం గ్రామ శివారు మేకల తండాకు చెందిన లకావత్ శ్రీను, రాధిక దంపతులకు కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈక్రమంలోనే శ్రీను ఇటీవల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అయితే తన కేసును పోలీసులు పట్టించుకోవడంలేదని మనస్థాపంతో నిన్న ఠాణాకు వచ్చాడు. హఠాత్తుగా ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. శ్రీనును కాపాడబోయిన ఎస్సై సాయి ప్రసన్నకుమార్, కానిస్టేబుల్ రవీందర్కు గాయాలయ్యాయి. బాధితుడిని దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు.



## కబ్జాదారులకే భయం..

- హైడ్రా అనంగనే కేటీఆర్, హరీశ్ రావు, ఈటల బయటికొచ్చిండ్రు
- బుల్డోజర్లు సిద్ధం.. ఎవరడ్డుకుంటారో రండి..
- గాంధీ కుటుంబంతో కేసీఆర్ ఫ్యామిలీకి పోలికా..?
- రాజీవ్ సద్భావనా యాత్రలో సీఎం రేవంత్

అక్షరదర్బార్, హైదరాబాద్: నాలాలు, చెరువులు, ఆక్రమించుకున్న వారే 'హైడ్రా'ను చూసి భయపడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఆర్థిక మూలాలు దెబ్బతీయాలని కొంతమంది చూస్తున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం అలాంటివారి భరతం పడుతుందని హెచ్చరించారు. హైడ్రా అనగానే కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్ బయటకు వచ్చారని.. పేదలు ఎవరైనా ఫామ్‌హౌస్‌లు కట్టుకోగలరా అని ప్రశ్నించారు. గాంధీ కుటుంబంతో కేసీఆర్ కుటుంబానికి ఏమైనా పోలిక ఉందా ? అని నిలదీశారు. ప్రధాన మంత్రి పదవినే త్యాగం చేసిన చరిత్ర సోనియా గాంధీది అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇవాళ చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గీతారెడ్డికి సద్భావనా అవార్డును ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 1990లో భారత్ సద్భావనా యాత్రను రాజీవ్ గాంధీ ప్రారంభించారని గుర్తు చేశారు. గీతారెడ్డికి అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.

### పేదలకు మేలు జరుగుతుంటే ఓరుస్తలేరు

దేశం కోసం ఆస్తులు, సంపదను గాంధీ కుటుంబం త్యాగం చేసిందని గుర్తు చేశారు. అత్యున్నత పదవులను సైతం త్యాగం చేసిన ఘనత కేవలం ఆ కుటుంబానికే దక్కుతుందని పేర్కొన్నారు. అలాంటి రాహుల్ గాంధీ కుటుంబం గురించి మాట్లాడే కనీస అర్హత కేటీఆర్‌కు లేదని ఫైర్ అయ్యారు. కేసీఆర్ కుటుంబానికి పక్కా దోపిడీ చరిత్ర ఉందన్నారు. నేడు నాలాలు, చెరువులు, ఆక్రమించుకున్న వారే 'హైడ్రా'ను చూసి భయపడుతున్నారని ధ్వజమెత్తారు. ఇదే హైడ్రాను బూచిగా చూపి రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని కుదేలు చేసేందుకు కొంతమంది చూస్తున్నారని ఆరోపించారు. మూసీ మురికిలో ఉన్న పేదలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని క్లారిటీ ఇచ్చారు. కానీ, ఆ పేదలకు మేలు జరుగుతుంటే ఓరుస్తలేరని ఫైర్ అయ్యారు. ఇప్పటికే బుల్డోజర్లను సిద్ధం చేశా.. ఎవరు అడ్డొస్తారో రండి అంటూ సీఎం సవాల్ విసిరారు. వాళ్ల ఫాం హౌస్‌లపై బోల్డోజర్లు వస్తాయనే భయంతోనే నేడు కేటీ ఆర్, హరీశ్‌రావు నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. తన ఇంటి ముందుకు వచ్చి చేతులు కట్టుకున్న రోజు లను హరీశ్‌రావు మర్చిపోయినట్లున్నారని కౌంటర్ ఇచ్చారు.



## పాలిటెక్నిక్ కళాశాలకు మహర్దశ

- రూ.28 కోట్లతో నిర్మాణ పనులు..
- జీవో జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం
- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- సీఎం రేవంత్, డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు..
- జిల్లా ప్రజలు, విద్యార్థుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు

అక్షరదర్బార్, హనుమకొండ: తమది గతంలో బీఆర్ఎస్ లాగా మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం బాలసముద్రంలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం (ప్రజా భవన్)లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ.. రూ.28 కోట్ల నిధులతో హనుమకొండ జిల్లాలో పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం కోసం జీవో జారీ చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు జిల్లా ప్రజలు, విద్యార్థుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎందరో మహానుభావులు, మేధావులకు విద్యా వేదిక హనుమకొండ పాలిటెక్నిక్ కాలేజ్ అని, నాడు నెహ్రూ ఆధ్వర్యంలో భవన నిర్మాణం జరగ్గా, ప్రస్తుతం తన చేతుల మీదుగా అమలు చేసుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే పశ్చిమ నియోజకవర్గంలో ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చే దిశగా వెళ్తున్నామని, నూతన భవన నిర్మాణ పనులను కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కోసం పాటు పడుతుంటే యూట్యూబ్ ఛానెల్స్ లతో ప్రతిపక్షాలు పబ్బం గడుపుతున్నాయన్నారు. అభివృద్ధి పనులు మేం చేస్తూ వెళ్తున్న క్రమంలో బీజేపీ, బీఆర్ఎస్ క్రెడిట్ మాదంటే మాదని కొట్టుకు చస్తున్నాయని, గత 10 ఏళ్ళు కేంద్రం, రాష్ట్రంలో మీరే ఉన్నారు కదా అప్పుడు ఏం చేశారని ప్రశ్నించారు. ఈసందర్భంగా హనుమకొండ పాలిటెక్నిక్ కాలేజీ యాజమాన్యం, పూర్వ విద్యార్థులు ఎమ్మెల్యేను ప్రత్యేకంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై అశ్రద్ధ వద్దు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

భీమారంలో ఉచిత మెగా వైద్య శిబిరం ..

అక్షరదర్బార్, హన్మకొండ: నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎదురయ్యే ఆరోగ్య సమస్యల పట్ల అశ్రద్ధ వహించద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ , హోంగార్డ్ సిబ్బందితోపాటు వారి కుటుంబ సభ్యులు, విశ్రాంత ఉద్యోగులు, అమరవీరుల కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేవారు. భీమారంలోని శుభం కళ్యాణ వేదికలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి సీపీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సైతం కంటి పరీక్షలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు ఉన్నా ఆరోగ్యం కోసం నిరంతరం వ్యాయామం, యోగా చేయడంతోపాటు దైనందిక ఆహారపు అలవాట్లలో మార్పు అవరసమన్నారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించగలమన్నారు. సమావేశంలో వెస్ట్‌జోన్ డీసీపీ రవీందర్, అదనపు డీసీపీలు రవి, సంజీవ్, సురేష్‌కుమార్‌తోపాటు ఏసీపీలు, ఆర్.ఐలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్ ఎస్సైలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.





## 26న కేబినెట్ భేటీ..

- సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం
- పలు కీలక అంశాలపై మంత్రివర్గం చర్చ

అక్షరదర్బార్, హైదరాబాద్: ఈనెల 23న జరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం 26వ తేదీకి వాయిదా పడింది. ఈమేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. ఈనెల 26న సాయంత్రం నాలుగు గంటలకు సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరుగుతుందని వెల్లడించారు. కేబినెట్ సమావేశం వాయిదా పడటానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ కేబినెట్ సమావేశంలో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు, హైడ్రా ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత కల్పించడం, రెవెన్యూ చట్టం, మూసీ బాధితుల అంశం, వరద నష్టం, రైతుభరోసా, డిజిటల్ హెల్త్ కార్డులు, రేషన్ కార్డులు తదితర అంశాలపై చర్చించే అవకాశముంది. ఈ మేరకు వివరాలను సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఛత్తీస్ గఢ్ లో మావోయిస్టుల పంజా..

- మంతుపాతర పేల్చడంతో ఇద్దరు ఐటీబీపీ జవాన్లు మృతి
- సెర్చ్ ఆపరేషన్ చేసి తిరిగి వస్తుండగా ఘటన..
- నారాయణపూర్ జిల్లా మోహాది అటవీ ప్రాంతంలో ఘటన

అక్షరదర్బార్, చర్ల : ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు మరో మారు పంజా విసిరారు. భద్రతా బలగాలే లక్ష్యంగా నారాయణపూర్ జిల్లా మోహాది అటవీ ప్రాంతంలో మందుపాతర పేల్చారు. సెర్చ్ ఆపరేషన్ చేసి తిరిగి వస్తున్న పోలీసులపై ఐఈడీలతో విరుచుకుపడ్డారు. ఈ పేలుడులో నలుగురు ఐటీబీపీ జవాన్లు తవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ ఇద్దరు జవాన్లు శనివారం మృతి చెందారు. దీంతో దండకారణ్యంలో మరో మారు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మావోల కోసం పోలీసులు అడవిని జల్లెడ పడుతున్నారు.



- ఇసుక అక్రమ రవాణాను క్యాష్ చేసుకుంటున్న కొందరు అధికారులు
- క్వారీల నుంచి ఇసుక లోడుతో బయలుదేరిన లారీలను మార్గమధ్యంలో ఆపి తనిఖీలు
- ఓవర్ లోడ్ కలిగిన లారీలను గుర్తించాక చర్చలకు అవకాశం
- డబ్బు ముట్టాక కేసు లేకుండా వదిలేస్తున్న వైనం
- తాజాగా 163 జాతీయ రహదారిపై ఓ అధికారి అదే పని
- ఓ హోంగార్డు ద్వారా వసూళ్ల దందా

# 'ఓవర్' కలెక్షన్!

అక్షరదర్బార్, హనుమకొండ : ఇసుక అక్రమ రవాణాను వివిధ ప్రభుత్వ శాఖల్లోని అధికారులు కొందరు క్యాష్ చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఓవర్ లోడును సొమ్ము చేసుకోవడంలో పోటీ పడుతున్నారు. ఇసుక క్వారీల నుంచి లోడుతో బయలుదేరిన లారీలను మార్గమధ్యంలో తనిఖీల పేరుతో ఆపి ఓవర్ లోడ్ కలిగిన లారీల నుంచి అందినకాడికి దండుకుంటున్నారు. ఇటీవల మహాదేవపూర్ ప్రాంతంలోని ఇసుక క్వారీల నుంచి ఇసుక లోడుతో వస్తున్న లారీల్లో కొన్నింటిని మార్గమధ్యంలో కాటారం సమీపాన ఓ అధికారి తన సిబ్బందితో ఆపటం, ఓవర్ లోడ్ కలిగి ఉన్నట్లు గుర్తించిన ఇసుక లారీలను కొంతసేపు నిలిపి వేయటం, చర్చల అనంతరం వదిలేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేసు లేకుండా బయటపడిన ఓవర్ లోడ్ లారీల యజమానులు లారీ లెక్కన డబ్బు సమర్పించుకున్నట్లు ప్రభుత్వ నిఘా విభాగాలు దృష్టికి వచ్చింది. అంతకుముందు వరంగల్ లో ఏనుమాముల వద్ద ఓవర్ లోడ్ ఉందని రెండు ఇసుక లారీలను ఆపి వే బ్రిడ్జి వద్దకు తరలించిన రవాణా శాఖలోని అధికారి ఒకరు చర్చల తర్వాత తూకం వేయించకుండానే కేసు లేకుండా వదిలేసినట్లు వార్తలు వచ్చాయి. తాజాగా కొద్ది రోజుల నుంచి హనుమకొండ జిల్లాలో 163 జాతీయ రహదారిపై ఇదే జరుగుతున్నట్లు తెలిసింది. రవాణా శాఖలోని ఓ అధికారి ఈ హైవేపై వివిధ చోట్ల ఇసుక లారీలను ఆపి ఒక హోంగార్డు ద్వారా తన వసూళ్ల దందా నిర్వహిస్తున్నట్లు సమాచారం.

**- రెండు కార్లు, వెంట..!**

మహాదేవపూర్ ప్రాంతంలోని క్వారీల నుంచి గురువారం తెల్లవారుజామున ఇసుకలోడుతో వరంగల్ నగరానికి బయలుదేరిన ఇసుక లారీల్లో కొన్నింటిని మార్గమధ్యంలో గూడప్పాడ్ సమీపంలో ఉదయం రవాణా శాఖలోని ఓ అధికారి తనిఖీల పేరుతో ఆపినట్లు సమాచారం. నాలుగైదు లారీల్లో ఇసుక ఓవర్ లోడ్ ఉందని ఈ తనిఖీల్లో వెల్లడైనట్లు తెలిసింది. ఇంకేముంది ఓవర్ లోడ్ కలిగిన లారీల యజమానులు లైన్ లోకి రావడం, చర్చలు జరగటం, ఒక్కోలారి లెక్కన ముడుపులు సమర్పించుకోవడం, కేసు లేకుండా ఓవర్ లోడ్ లారీలు వెళ్లిపోవడం జరిగిందని సమాచారం. ఈ లారీలు భూపాలపల్లి జిల్లాకు చెందినవని తెలిసింది. శుక్రవారం సేమ్ ప్లేస్ లో ఇలాగే జరిగినట్లు తెలిసింది. ఓవర్ లోడ్ ఉందని కొన్ని ఇసుక లారీలను ఆపిన రవాణా శాఖలోని అదే అధికారి చర్చలకు ఛాన్స్ ఇవ్వటం, సఫలం కాగానే సదరు లారీల యజమానులు ముడుపులను సమర్పించుకోవడం, కేసు లేకుండా వెళ్లిపోవడం జరిగింది. ఓవర్ లోడ్ ఉందనే కారణంతో అధికారి ఆపుతున్న ఇసుక లారీల యజమానులు కేసు లేకుండా వెళ్లిపోవడానికి ఒక్కో లారీకి రూ.3500 నుంచి రూ.5 వేల వరకు ముడుపులను సమర్పించుకుంటున్నట్లు సమాచారం. ఈ అధికారి ప్రయాణిస్తున్న కారు వెంట మరో కారు ఉంటుండగా ఆ రెండో కారులో ఒక హోంగార్డు ఉంటున్నట్లు తెలిసింది. అధికారి ఇసుక లారీలను ఆపిన తర్వాత ఆయన వెంట మరో కారులో ఉంటున్న హోంగార్డు చర్చలు జరుపుతుండటం, కలెక్షన్ చేస్తుండటం పకడ్బందీగా జరుగిపోతున్నట్లు తెలిసింది. శనివారం కూడా 163 హైవేపై దామెర–వంగపహడ్ ప్రాంతంలో ఈ అధికారి హోంగార్డుతో కలిసి ఇసుక లారీలను ఆపడం, టాక్స్ అనంతరం లారీల ఓనర్స్ కేసు లేకుండా వెళ్లిపోవడం జరిగిందని, ఇదంతా ప్రభుత్వ నిఘా విభాగాల దృష్టికి వచ్చిందని సమాచారం. ఒకవైపు ఇసుక క్వారీల్లో అదనపు బకెట్ రూపంలో లారీల్లో ఇసుక అక్రమ లోడింగ్ జరుగుతుండగా, మరోవైపు ఓవర్ లోడ్ రూపంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతుండటం చర్చనీయమైంది.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న కళాజాత సభ్యులు

## బ్యాంక్ సేవలపై విద్యార్థులకు అవగాహన

అక్షర దర్బార్ మల్హార్ : తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తాడిచెర్ల బ్రాంచ్ ఆధ్వర్యంలో పెద్దతూండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత వారు బ్యాంకు పథకాలపై బ్యాంక్ స్కీమ్స్ పై మ్యాజిక్ షో ద్వారా తెలియజేశారు. ముఖ్యంగా సురక్ష బీమా యోజన జీవనజ్యోతి భీమా యోజన అటల్ పెన్షన్ యోజన .ఎన్పిఎస్ వాత్సల్య చిన్నపిల్లల కొరకు కొత్త స్కీమ్ 18 నుంచి 8 సంవత్సరాల లోపు వారు కూడా రిటైర్మెంట్ స్కీమ్ గురించి స్కూల్ విద్యార్థులకు తెలియజేశారు. స్కూల్ హెడ్మాస్టర్  బ్యాంకు మేనేజర్ సాయిసార్, అమీర్ కళాజాత బృందం సభ్యులు విజయ్ విజేషన్ రియాజ్ డప్పు కళాకారులు. విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలి

**టీ రైతు రక్షణ సమితి  జిల్లా అధ్యక్షులు కిషన్ రావు**



అక్షర దర్బార్, పరకాల : సీసీఐ ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు  చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ సీసీఐ పత్తి రేటు రూ.7521 ఉండగా ప్రైవేట్ వ్యక్తులు రూ.6వేల నుంచి రూ.6500 వరకు కొనుగోలు చేస్తున్నారని, రైతులు ఒక క్వింటాలుకు రూ. వెయ్యి నుంచి రూ.1500 నష్టపోతున్నారని, ఒక రైతు సాధారణంగా రూ.10 క్వింటాల పత్తి అమ్మితే పదివేల రూపాయలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో వర్షం ప్రభావంతో నష్టపోయిన రైతులపై ప్రైవేటు వ్యక్తులు పత్తి కొనుగోలు చేస్తూ ఆర్థికంగా నష్ట పెడుతున్నారని అన్నారు.  వెంటనే సిసిఐ పత్తి కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసి రైతులకు లాభం చేకూర్చాల్సిందిగా డిమాండ్ చేశారు.



## పశువులకు గాలికుంటూ వ్యాధి టీకాలు వేయించాలి

అక్షరదర్బార్ దుగ్గొండి : పశువులకు గాలికుంటూ వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకాలను వేయించాలని పశుసంవర్ధక శాఖ వరంగల్ జెడి బాలకృష్ణ సూచించారు శనివారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో  మండలంలోని నాచినపల్లి గ్రామంలో గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశుసంవర్ధక శాఖ జెడి బాలకృష్ణ ముఖ్యఅతిథి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గాలికుంటూ వ్యాధి టీకాలను గ్రామంలో మొత్తం184 పశువులు, 52 తెల్ల పశువులు,132 గేదెలకు టీకాలు చేసినట్లు డాక్టర్ శారద తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు గోపాల మిత్రులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పాలకుర్తి ఎస్సై, సీఐని సస్పెండ్ చేయాలి

**ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్**



అక్షరదర్బార్, పాలకుర్తి :  పాలకుర్తి ఎస్సై, సీఐని తక్షణమే సస్పెండ్ చేయాలని, వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని లంబాడ హక్కుల పోరాట సంఘం (ఎల్హెచ్పీఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాలకుర్తి పోలీస్ స్టేషన్లో నిన్న ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడి వరంగల్ ఎంజీఎం లో చికిత్స పొందుతూ మృతి చెందిన లకావత్ శ్రీను చావుకు ఎస్ఐ. సీఐ కారణమని ఆరోపించారు. శ్రీనును పోలీసులు కొట్టడం బాధాకరమని, ఘటనపై పూర్తి విచారణ జరపాలని, పోలీసులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీను తల్లిదండ్రులకు న్యాయం జరగకపోతే గిరిజన సంఘాలను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## గీత కార్మిక సంఘం 67 వ వార్షికోత్సవం

అక్షర దర్బార్, పరకాల : శాయంపేట మండలం పెద్దకోడేపాక గ్రామంలో కల్లు గీత కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు తడక శ్రీనివాస్ అధ్వర్యంలో కల్లుగీత కార్మిక సంఘం 67 వ వార్షికోత్సవాలు (తెలంగాణలో పదేండ్ల  ప్రయాణం),జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు తడక కుమార్ స్వామి, తడక ఈశ్వర్, సుధాకర్, ఐలీ సాంబయ్య, రాజు, మార్క జితేందర్, రఘుపతి, బుర్ర విజయ్, కారంగుల గాంధీ, తదితరులు పాల్గొన్నారు





- రాణాలో పెట్రోల్ పోసుకొని ఒంటికి నిప్పు..
- చికిత్స పొందుతూ ఎంజీఎంలో యువకుడి మృతి
- పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగిన మేకలతండా వాసులు
- శ్రీను మృతికి కారకులైన ఆరుగురిపై కేసు నమోదు
- మృతుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పరామర్శ
- ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్

# పాలకుర్తిలో హైటెన్షన్

అక్షరదర్బార్, పాలకుర్తి : జనగామ జిల్లా పాలకుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో నిన్న ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన సంచలనం సృష్టించింది. అతన్ని వెంటనే వరంగల్లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా ఈరోజు ఉదయం మృతి చెందాడు. దీంతో ఆగ్రహించిన కుటుంబసభ్యులు, మేకల తండావాసులు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులను సస్పెండ్ చేయాలని, మృతుడు శ్రీను ఆత్మహత్యకు కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ తండావాసులు నినాదాలు చేయడంతో తీవ్ర ఉద్రిక్తత తలెత్తింది. శ్రీను మృతికి కారకులైన ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

### అసలేం జరిగింది

జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని మేకలతండాకు యువకుడు లకావత్ శ్రీను పాలకుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య యత్నం చేసుకున్నాడు. శ్రీనును కాపాడే ప్రయత్నంలో ఎస్సై సాయి ప్రసన్న కుమార్, కానిస్టేబుల్ రవీందర్లకు కూడా గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన శ్రీనును తొలుత పాలకుర్తి ప్రభుత్వాసుపత్రికి అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. 70 శాతంపైగా గాయాలైన శ్రీను చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. శ్రీను మృతి చెందిన వార్త తెలుసుకున్న తండావాసులు మూకుమ్మడిగా పాలకుర్తి పోలీస్ స్టేషన్ ఎదుట పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులను సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు.

### ప్రజా ప్రతినిధుల పరామర్శ

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఎంజీఎం ఆసుపత్రికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర రావు జరిగిన ఘటనపై ఆరా తీసి బాధితులను ఓదార్చి ధైర్యం చెప్పారు. మృతుడి కుటుంబానికి వెంటనే రూ.10 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పాలకుర్తిలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ మీడియా సమావేశం నిర్వహించి కేసు వివరాలు వెల్లడించారు. మరోవైపు ఎలాంటి సంఘటనలూ తలెత్తకుండా పాలకుర్తి పోలీస్ స్టేషన్ ముందు భారీగా పోలీసులను మోహరించారు. ఇటు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ జరిగిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సైలపై చర్యలు తీసుకోవాలని, గిరిజన కుటుంబానికి జరిగిన అన్యాయంపై విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.



# టెన్షన్..టెన్షన్..

- అశోక్ నగర్ లో నిరుద్యోగుల ఆందోళన
- జీవో నెంబర్ 29ని రద్దు చేయాలని డిమాండ్
- కేంద్ర మంత్రి బండి సంజయ్ మద్దతు
- అరెస్ట్ చేసి బీజేపీ కార్యాలయానికి తరలింపు

అక్షరదర్బార్, హైదరాబాద్ : గ్రూప్ –1 అభ్యర్థుల ఆందోళనతో అశోక్‌నగర్‌లో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. జీవో నెంబర్ 29ని రద్దు చేసి జీవో నెం 55ను అమలు చేయాలంటూ నిరుద్యోగులు శనివారం ఆందోళనలకు పిలుపునిచ్చారు. వీరి నిరసనకు కేంద్రమంత్రి బండి సంజయ్ మద్దతు తెలిపారు. బండి సంజయ్‌తో పాటు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున అశోక్‌నగర్ చేరుకుని ఆందోళన చేస్తున్న అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ నిరసనకు దిగారు. ఈ క్రమంలో ఛలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆందోళన కాస్త తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఎట్టిపరిస్థితుల్లోనూ సెక్రటేరియట్‌కు వెళ్లి తీరతామని బండి సంజయ్ స్పష్టం చేశారు. దీంతో పెద్ద ఎత్తున పోలీసులు అక్కడకు చేరుకుని కేంద్రమంత్రిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. చివరకు బండి సంజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో విద్యార్థులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. అశోక్‌నగర్ నుంచి ఛలో సెక్రటేరియట్‌కు బయలుదేరిన బండి సంజయ్‌ను తెలుగు తల్లి ఫ్లైఓవర్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి బీజేపీ కార్యాలయానికి తరలించారు.

### డీజీపీ హెచ్చరిక..

మరోవైపు ఆందోళన చేస్తున్న గ్రూప్ వన్ అభ్యర్థులను డీజీపీ జితేందర్ హెచ్చరించారు. గ్రూప్ 1 పరీక్షల కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్ల మీదికి వచ్చి సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకోమని స్పష్టం చేశారు. శాంతిభద్రతలను రక్షించాలనే నిన్న గ్రూప్ –1 అభ్యర్థుల ఆందోళనను అరికట్టామని అన్నారు. సమస్య పరిష్కారానికి సుప్రీం కోర్టుకు వెళ్ళాలి కానీ రోడ్ల మీద ఆందోళన చేస్తే ఊరుకోమంటూ డీజీపీ జితేందర్ వార్నింగ్ ఇచ్చారు.



# అనిల్ యాదవ్ కు జర్నలిస్టుల శుభాకాంక్షలు

అక్షర దర్బార్ సంగెం: తెలంగాణ బిసి ప్రజాసంఘం సంగెం మండలానికి అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన వేల్పుల అనిల్ యాదవ్ ను శనివారం సంగేం మండలానికి చెందిన జర్నలిస్టులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం స్వీట్లు పంచి బాణాసంచా కాల్చారు.కలిసిన వారిలో జర్నలిస్టులు పుల్ల సతీష్,బాషిపాక రాములు,మచ్చిక వీరస్వామీ,ముదురుకోలా సందీప్,సిద్ద నాగారాజు,తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గునగంటి మోహన్

అక్షర దర్బార్,తొర్రూరు : గౌడ కులస్తులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తాటి చెట్లను తొలగించిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గునగంటి మోహన్ డిమాండ్ చేశారు. శనివారం సంఘం ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ..నరసింహులపేట మండలంలోని బొజ్జన్న పేట గ్రామంలో గౌడ కులస్తులకు సంబంధించిన తాటి చెట్లను ఆ గ్రామానికి చెందిన కందుల దామోదర్ రెడ్డి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా జెసిబితో తాటి చెట్లను తొలగించారని ఈ విషయంపై ఈనెల 8న తొర్రూరు ఎక్సైజ్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా గౌడ కులస్తులపై కేసులు పెట్టారని ఆరోపించారు. దామోదర్ రెడ్డి జెసిబి ఓనర్ నల్లమాస రాజుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దొరికిన రామన్న, మండల అధ్యక్షుడు దికొండ మధు గౌడ్, ప్రధాన కార్యదర్శి నలమాస శ్రీను, నాయకులు మెరుగు కృష్ణ, మెరుగు వెంకన్న, రాంపల్లి రమేష్, అశోక్, వీరన్న, శ్రీను, ఏకాంబరం, యాకన్న, రమేష్, సారయ్య, మల్లయ్య, బిక్షపతి, రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న గీత కార్మిక సంఘం నేతలు




# సికింద్రాబాద్‌లో ఉద్రిక్తత

- ముత్యాలమ్మ ఆలయ ఘటనపై హిందూ సంఘాల ఆందోళన
- అడ్డుకున్న పోలీసులు.. లాఠీచార్జి..

అక్షరదర్బార్, హైదరాబాద్ : సికింద్రాబాద్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహ ధ్వంసం ఘటనకు నిరసనగా హిందూ సంఘాలు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేశారు. ఇటీవల కుమ్మరిగూడ ముత్యాలమ్మ ఆలయంలోని అమ్మవారి విగ్రహాన్ని సోమవారం ఓ ఆగంతకుడు ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. అమ్మవారి విగ్రహాన్ని కాళ్లతో తన్నుతూ పడగొట్టాడు. ఆలయం గద్దెపైకి ఎక్కి మరింత ధ్వంసానికి పాల్పడుతుండగా.. స్థానికులు పట్టుకుని కొట్టి పోలీసులకు అప్పగించారు. ఈ వీరంగమంతా సీసీ కెమెరాలో రికార్డయ్యింది. ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో హిందూ సంఘాలు మండిపడ్డాయి. కాగా, దీంతో ఆగంతకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ముత్యాలమ్మ ఆలయంపై దాడిని నిరసిస్తూ శనివారం హిందూ సంఘాలు ఆందోళన చేపట్టాయి. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపాయి. వారిని పోలీసులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం నెలకొంది. తమను అడ్డుకోవడంతో ఆందోళనకారులు పోలీసులపై చెప్పులు, కుర్చీలు, వాటర్ ప్యాకెట్లు విసిరారు. ఈ క్రమంలో ఆందోళనకారులు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు.